


శ్రీ ఆర్. యం. చిదంబరం

ప్రతి సత్కార్యానికీ అండని వ్యక్తి సీత— తెలుసుకున్న దాని మొగ్గలూ మొగసి— హృదయంలో మాసిపోని పరిపక్వతని సృష్టించి మాయమైంది — హుం! .... సీత!.... తనకు జీవితమంటే ఏమిటో బోధించింది. సమాజంలో వున్న వ్యక్తులను దూరంగా ఒదిలేస్తూ ప్రతి వ్యక్తినీ తను నడిపిస్తుంటే సీత తన్ను కలిసి మాసిన తలుపులు తెరిచి అంతా చూపించింది తనకు — కాని తను మాత్రం సీతకు ఎలాంటి ఉపకారమూ చేయలేకపోయాడు.

చేతిలోని సిగరెట్టు పూర్తిగా కాలిపోయి బూడిదగా మారింది. సీత జీవితం కూడా అలాగే దగ్ధమైపోయింది. సీత కళ్లు తెరిచి సూటిగా చూసినంత కాలం ఆమెను అర్థం చేసుకోలేకపోయాడు. ఆమెను గురించి ఆలోచించటమే అనవసరమనుకున్నాడు. కాని సీత కనిపించకుండా చీకటిలోకి పోయి అదృశ్యం కాగానే అతని హృదయాన్ని ఏదో కలవరం ముసురుకున్నట్టనిపించింది. అప్పట్నుంచి ఆత్మ మథనం ప్రారంభమైంది.

నల్లటి నిశీధిలాంటి జుట్టు — సంస్కారం మాత్రం లేదు. అమావాస్యను అపహాసిస్తున్న నేత్రాలు— జీవితపు సుడిగాలుల వేడికి ఎండిపోయిన పెదవులమీద వాడిపోయి పండుటాకులా రాలిపోవటానికి సిద్ధంగా వున్న చిరునవ్వు— అందులోనే 'అనంత' మంత నిర్లక్ష్య భావం అంతర్లీనం.... ఇవన్నీ అతనికి కనిపించి కలవరపరుస్తున్నాయ్. సరిగ్గా నెల రోజుల క్రితం తనకు సీత పరిచయం....

"రామమ్మ గారూ!" అని మెల్లిగా పిలిచాడు దాసు. సమాధానంగా అరుగుకు దగ్గరగా వున్న వేపచెట్టు మెల్లిగా తల వూపింది. దాసు తలుపుకున్న దమ్మిడీయంత కన్నంలోంచి లోపలికి చూస్తూ, మెల్లిగా తలుపు తడుతూ మళ్ళీ పిలిచాడు. అరనిమిషం గడిచాక తలుపు చెక్క కిర్రుమని తెరుచుకుంది. రామమ్మ నెత్తిమీది బట్ట సరిచేసుకుని "నువ్వా బాబూ!.... ఏం కావాలి?" అని అడిగింది.

"ఓ వంద అప్పడాలు కావాలి" అన్నాడతను తడుముకుంటూ. మడిచి వున్న రూపాయి కాసును జేబులోంచి తీసి అందివ్వబోతూ.

"అయ్యో!.... అరగంట క్రితమే ఉన్నవన్నీ మరొకళ్ళు పట్టుకుపోయారు.... కూర్చోమన్నా రా బాబూ!.. రెడీగా వుంచుతా."

దాసు మలబారు అప్పడాలు కొనుక్కోడానికి మొదటి మెట్టు దిగబోయాడు.

"వెళ్ళిపోతున్నావా బాబూ!... నీతో ఒక్క సంగతి చెప్పాలి. ఓ మాట్లా వస్తావా? అయిదు నిమిషాలు. అంతే" అంది.

దాసు కొంత విసుక్కున్నా రామమ్మ మాటను కాదనలేక లోపల కెళ్ళాడు. అప్పడాలకోసం ఇక్కడికెందుకు రావాలని దాసు చాలాసార్లు అనుకున్నాడు. ఓనాడు సినిమా కెడితే హాల్లో ఆమెను రామమ్మ తటస్థపడింది. మాట్లాడుకోటంలో రామమ్మ అప్పడాలు కావలిస్తే తన దగ్గరకు పంపమంది. అప్పుడు ఆ వేళనుండి రామమ్మమీద అవ్యాజమైన ఆదరణ. అతను గోడవారనున్న పేకేజి పెట్టెమీద కూర్చున్నాడు. రామమ్మ ఎందుకో కొంతసేపు మౌనం దాల్చింది.

లోపల తిరగలిమీద ఎవరో పిండి విసురుతున్న చప్పుడు వినిపించగానే దాసు ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేశాడు. గాజుల గలగలలు కూడా వినిపిస్తున్నాయ్. ఆ యింట్లో రామమ్మ తప్పించి మరెవరూ లేరు. మరి తిరగలి విసురుతున్న దెవరు? అతను మెల్లిగా లోపలికి తొంగి చూశాడు.

"ఈమధ్య బొత్తిగా రావటం మానేశావేమిటి బాబూ! నా అన్నవాళ్లు లేని ఈ దిక్కుమాలిన దానింట్లోకి నువ్వొచ్చి రావటం ఆశ్చర్యంగా వుందా?...."

"సీతా!.... సీతా!...." అతి సున్నితమైన హృదయం కలిగిన దాసు అయోమయంగా అలా చూస్తూ కూర్చున్నాడు.

సీత మెల్లిగా వచ్చి అతని ముందే నిలబడింది. దాసు భయంభయంగా ఆమె ముఖంలోకి చూశాడు. రామమ్మ సీతను తన కెందుకు పరిచయం చెయ్యబోతోందో కూడా అతని కర్థం కాలేదు. 'వెంటనే పారిపోయిరా!' అనిపించింది దాసుకు. కొత్తగా మాసిన తెల్లటి చీర కట్టుకుంది. కళ్ళు మాత్రం జీవితానుభవాల్లో మెరిసిపోతున్నాయ్. దాసు తలవంచుకు కూర్చున్నాడు.

దాసు అత్యంత మొదట్నుంచీ అంతే— క్లాసులో అమ్మాయిలను దొంగతనంగా చూసేవాడు. కాని వాళ్లు మాత్రం అతని కేసి చూసినప్పుడు తలవంచేసుకునేవాడు. పుట్టింటికొచ్చిన పెద్దక్కయ్య తనకు వడ్డిస్తుంటే కూడా తలవంచుకునే తినేవాడు. ఇంకా యౌవనం పైబడలేని వ్యక్తి—అపరిచిత— ఎదురుగా వుంటే ఎలా మాట్లాడగలడు?

"ఇతనే నమ్మాయ్! దాసంటే! ఎంతో బుద్ధిమంతుడు. పరోపకారి. అందరు కాలేజీ కుర్రాళ్ళకుమల్లే అల్లరిచిల్లరగా తిరగేవాడు కాదు."

"మీ గురించి నాకు రామమ్మ గారు చాలా చెప్పారు. నా చరిత్ర చెప్పుకుని మిమ్మల్ని విసిగించటం నా అభిమతం కాకపోయినా అది తప్పనిసరి—" ఆమె నవ్వుతూ ఆగిపోయింది. సీత కంఠస్వరం కూడా దాసును ఆకర్షించింది.

"నేను చాలా చదువుకున్నానని మీరు చెప్పనవసరం లేదు. నన్ను చూస్తేనే తెలుసుంది. ఒకళ్ళను యాచించటం నా హృదయానికి ఎంతో బాధాకరం. అసలు మేం ఎంతో గౌరవంగా బతికినవాళ్ళం. ఇలా బీదతికి పోయాం— ఇదంతా అనాంభాగంతో ... వున్నానని అనుకోకండి. ఇదంతా నా ... గా వుంటుంది కదూ మీకు?" మళ్ళీ ఆమె నవ్వి... దాసుకింతా ... కనిపించింది. తను అప్పడాలకని రావటం మేమిటికి ఈ అర్థం ... తన్నిలా నిలదీయటమేమిటి? సీత నవ్వులో మాటల్లో — మనకి తెలుసో దొంగ లేదు. అర్థం కాని మనస్తత్వం గోచరిస్తాయి. దాసు తెలుసుకోటానికి సాహసం లేక వింటున్నాడు. ఆమె మళ్ళీ మొదలు పెట్టింది:

"ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటారు?.. నేను ప్రస్తుతం అడుక్కుంటున్నా — అందుకు నలుగురూ - ముఖ్యంగా మీరు సాయం చేయాలి. ఇక్కడందరూ నాకు ..."

అంటాడు. అందుకని త్వరలో మీ కాలేజీకి వస్తాను. మీరు నలుగురు స్నేహితులతోను నా దీనగాథ చెప్పి నాలుగు డబ్బులు వచ్చేట్టు చెయ్యాలి. ఈ ఉపకారమే నేను మీ దగ్గర నుంచి అర్థించేది. మనం మానవులమైన తరువాత ఒకరికొకరు సాయం చేసుకోకపోతే ఎలాగ?... ఏమంటారు?"

"తనవల్ల అయిన సాయం బాబు బాబు తప్పకుండా చేస్తాడమ్మా—" అంది రామమ్మ. బాబు అంగీకార సూచకంగా తల ఊపాడు.

"మర్చిపోకండి — రామమ్మ గారికి మల్లే మీరూ ఆదరించాలి. తోటి సోదరిని కదా!... దయవుంచండి" మరునిమిషం సీత పిండి వినక టంలో పడిపోయింది ఆమె సంభాషణను బట్టి ఆమెను గురించి ఎలాంటి అభిప్రాయమూ రూపొందించుకోలేక పోయాడు.

"అయితే రామమ్మ గారూ!— ఈవిడ ఎవరండీ?"

రామమ్మ విషాదంగా నవ్వింది

"నా కేమాత్రం ఏం తెలుసు నాయనా?... నాలుగురోజుల క్రితం ఇద్దరు పిల్లల్తో వచ్చింది. తనెంతో మర్యాదగా బ్రతికానని, కొన్ని కారణాంతరాలవల్ల తనకీ గతి పట్టిందని, తనను ఆదరించాలని మొత్తుకుని ఏడ్చింది. ఏం చేయను బాబూ! కష్టాలనుభవించిన దాన్ని. కనికరం కల గుండె. ఆమె సాక్షాత్తూ నా కూతురనిపించింది. దగ్గరే వుండమన్నాను. ఈ యింట్లో ఎవరున్నారు కనక నా! ఒంటరి దాన్ని. సరదాగా వుంటుందని వుంచుకున్నా—ఇంకా ఏదో సాయం చేయాలనే వుంది. కాని డబ్బు లేదు. ఉంటే ఆదుకోగలిగేదాన్ని?... దాని కొడుకులు — చిదిమితే పాలుగారతారు. వాళ్ళు అలాగే తిరుగుతుంటారు." రామమ్మ కంఠం బొంగురు పోవటంవల్ల ఇంకేమీ చెప్పలేకపోయింది.

"దాని కొడుకులు చిదిమితే పాలుగారతారు.... వాళ్ళు అలాగే తిరుగుతుంటారు! అన్న మాటలు బాబు చెవిలో ప్రతిధ్వనించాయి."

అయితే వాళ్ళే, నేనూ!....

* * *

హాస్టల్ నవలను ఇంటి దగ్గర ఎవరితో ... కొనుక్కుని తన గదిలో ... చదువుతున్న బాబును ... ఆ సాయంత్రం ... దీని కన్నా ... సంభాషణ ... జ్ఞాపకం వచ్చింది.

"అయితే నీను ... — నాన్న ... ఈ డబ్బు ఎందుకు నీకు?" అనడిగాడు ఆ బాబు.





సీత కళ్లు తన్ను సూటిగా చూసినంత కాలం ఆమెను అర్థం చేసుకో లేకపోయాడు. కాని సీత కళ్ళు రెండూ చీకట్లోకి పోయి అదృశ్యం కాగానే అతని హృదయాన్ని ఏమిటో తెలుసుకోగన్న ప్రసరించింది

★

"అమ్మగారి కాని నాన్న లేరండి. తమ్ము డొకడున్నాడు. ... ఇచ్చే డబ్బుతో మా అమ్మకిస్తాను. ... చండి బాబూ!"

ఈ మాటలు ... వచ్చినటు న్నాయి. ... మనిషి ... చిన్న ... నెలకు ... సంపాదిం ... తిరుగుతున్నాను. ... పుస్తకమని బాబు చదువుతున్నాడు.

... నా బతికి ... సాయం ... నాన్న ... వాడు. కాని ... ... చేసినా ... తిరుగా చెం పిక ముగా సాయము చేయ ...

... పి. మునలయ్య, ఎలిగి...

... మిస్సు ... సాయం ... అనవసరం ... చెప్పాడు.

... ఇంటి ... నిజంగా ... దిక్కు ... చేశాడు.

ఆ చిన్న ... సిగరెట్టు పొగ ... పొగలోకి ...

"... ... అమ్మ ... ఇష్టం ...

## సన్నిహితులు

"మీ గోడలు చాలా పల్చగా వున్నాయి. ప్రక్క గదిలోని రేడియో మీ గదిలో వున్నట్టే ఉంటుంది" అన్నాడో యువకుడు వృద్ధునితో.

"ఆ! అంత దాకా ఎందుకు? నాకు తలనొప్పి వచ్చిందంటే నా ప్రక్క గదిలో ఆయన రెండు ఆస్పిరిన్ మాత్రలు తీసుకొంటూ ఉంటాడు" అన్నాడు వృద్ధుడు.

ఖూనీ చేస్తావటా?" అని పెద్దవాడు గద్దించాడు. దాసు ఇద్దర్నీ సమాధానపరచి పంపేశాడు.

* * *

రామమ్మతో వస్తానని సుమారు గంటగానే అక్క చేత్తో పట్టుకుని కుర్రాళ్ళిద్దరూ వచ్చారు.

"నమస్కారమండి బాబూ!...మామ్మగారూ!...ఈయనెంత మంచివారు దాసుగారు?... దేవుడిలాంటివారు" అన్నాడు పెద్ద కుర్రాడు.

సీతకు సాయం చేయాలని ఎంతైనా వుంది దాసుకి. కాని నలుగురితో తానా మనసులోది ఎలా చెప్తాడు? సీతే కనక ముసలిదైతే ఇంత గొడవ లేకపోను. కొద్దిగా వాడిన పువ్వులాగానే విరిసి వుందన్న సంగతి తనతోటి విద్యార్థులకు తెలియనిది కాదు. స్వతంత్రించి డబ్బిస్తే సీత ఎలాంటి అర్థాలు తీసుకుంటుందో!...అదీ కాక తన అత్త అంగీకరించదు కూడా. సీతకు తనేదో వాగ్దానం చేసినట్టు, అది పూర్తిచేసే బాధ్యత తనమీద వున్నట్టు దాసు ఫీలయ్యాడు. జరిగిందంతా తెల్సుకుంటే అతనికంతా అసందర్భంగా కనిపించింది. విషాదచ్ఛాయల్ని కారుమబ్బుల్లా క్రమ్ముకుంటే సీత నవ్వు — ఆమె మాటల్లో ప్రవహిస్తున్న వ్యథాపూరితవాహిని — ఎదురుగా కనిపిస్తూ — వినిపిస్తూ వున్నాయ్.

రెండో రోజు వుదయం పాలెంలోంచి ఏదో గాని తీసుకెళ్ళాడు. అప్పటికి సీత పెద్ద కుర్రాడికి లెక్కలు చెబుతోంది. అతను పొట్లాం అందిస్తూ,

"తీసుకోవోయ్!... నీ కోసం తెచ్చాను" అన్నాడు. సీత నెటుక్కున మొహంమీద విషాదరేఖల్ని పులుముకుంటూ నిటారైంది.

"ఎప్పుడూ పొద్దున్న బిస్కట్లు — పాలు — తెప్పించి మరొకటి తినడు దా నాయనా!"

అతని ఆత్మాభిమానం దెబ్బతింది.

* * *

సెకండియర్ క్లాసులోకి సీత వచ్చేసరికి దాసు నెత్తిమీద పిడుగు పడ్డట్టైంది. ఏదో మాటవరసకి అంటున్నాడు కాని నిజంగా వస్తుందనుకోలేదు. అనర్గళంగా సాగుతున్న ఇంగ్లీషు లెక్చరుకు అంతరాయం కలిగించిన ఆ 'అడుక్కునే దాన్ని' అందరూ చిరాగ్గా చూశారు. సీత తను ప్రిన్సిపాలు దగ్గర్నుంచి తెచ్చిన అనుమతిపత్రాన్ని లెక్చరరు కందించింది. లెక్చరరు అది చదివి వినిపించి ఇవ్వాళ్టి నుంచి వాళ్ళను తీరిగా యిమ్మన్నాడు. తను మాత్రం ఓ అర్ధరూపాయిచ్చాడు. కాని ఎవ్వరూ దమ్మిడీ అయినా వెయ్యలేదు. దాసు గుండెలో అగ్నిజ్వాలలు రగుల్కొన్నాయి. సీత ఆశగా అయిదు నిమిషాలు చూసి నిరాశగా వెళ్ళిపోతూ అతనికేసి వో మాటు చూసింది. ఆ దృక్కుల్ని భరించలేని దాసు తలవంచుకున్నాడు. తను సీతకు ద్రోహం చేసినట్టు భావించుకుని కుమిలిపోయాడు. ఒకరిద్దరు స్నేహితులతో ఆమె విషయం చెప్పేసరికి అతన్ని చూసి ఫక్కున నవ్వారు. ఆ క్షణం నుండి దాసు మాత్రం అర్ధం కాని ఆ వేదనలో లీనమయ్యాడు....

నాలుగు రోజులు గడిచాయి.

రామమ్మ యింటివేపు వెళ్ళటం మానుకున్నాడు. వెడితే సీత ఎలాంటి మాటలు విసురుతుందో అతను వూహించగలడు. ఆ దిక్కుమాలిన దానికోసం తనెందుకు బాధపడాలి? కాని అంతరాంతరాల్లో ఎక్కడో మాత్రం బాధ మసులుతోంది. రామమ్మ దగ్గర అప్పడాలు కొనే విద్యార్థి తనొక్కడే కావటం తన దురదృష్టం.

ఆ సాయంత్రం వీధి చివరనున్న [illegible] దాసును ప్రత్యేకంగా పిలిచి కొన్ని హెచ్చరికలు చేశారు. పంతులు అతన్ని పలకరించి ఆరు నెలలు కావస్తోంది. అతను చేసిన హెచ్చరికల్లో మొదటిది:

దాసు, రామమ్మ పన్నిన వలలో చిక్కుకున్నాడని. అందరూ అలా అనుకుంటున్నారు కనుక తను కూడా విశ్వసిస్తున్నాడని.

ఇంక రెండోది:

సీతను రామమ్మ తన రోజులు గడపటానికి చాలా నీచంగా వుపయోగించుకుంటోంది కనుక దాని తేనె మాటలకు లొంగవద్దని —

దాసు మొదటిసారిగా తన సహనం అన్ని మెట్లు తెల్ల నిలువునా ఆపేచి నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

దాసు ఇంటికి వెళ్ళిపోతుంటే సీత పెద్ద కొడుకు రొప్పుతుంటూ, రొజుకుంటూ వచ్చి 'మా అమ్మ పిలుస్తోందండి. మిమ్మల్ని తీసుకు రమ్మంది' అన్నాడు. అరుగుమీద నిలబడివున్న సీత అతనిలో భయాన్ని రెట్టింపు చేసింది. బరువుగా అడుగులు వేసుకుంటూ వెనక్కి తిరిగాడు.

"ఏమండీ!...అసలు కనిపించటం మానేశారు!" అంటూ నవ్వింది.

"అప్పడాలకోసమైనా రాకేం బాబూ?" అని ప్రశ్నించింది రామమ్మ.

"అబ్బే — ఏం లేదండీ — ఇంటి దగ్గర పనుండటంవలన రాలేకపోతున్నానండీ!"

అత ననుకున్న దానికి విరుద్ధంగా సీత వూరుకుంది.

"ఎందుకో పిలిచారట!..." అన్నాడు నిశ్శబ్దాన్ని చీలుస్తూ.

"ఆ...ఏం లేదు. మీరు నాకు సాయం చేయాలని ఎంతో ప్రయత్నించారు... కాని ఆ కుర్రాళ్ళకు జాలి కలగలేదు. మీ శ్రమే మిగిలింది." సీత ఈ మాటలు వ్యంగ్యంగా అంటూందో — హృదయపూర్వకంగా అంటూందో అతనికి అవగాహన కాలేదు. దాసుకు కత్తిపోటు తిన్నట్లైంది.

అత్త వంచన ఎవరు చేసుకుంటున్నట్టు? అతను 'వస్తా' నని వచ్చేశాడు.

* * *

మరో వారం గడిచింది.

ఓ నాడు అప్పడాలకోసం రామమ్మ ఇంటికి వెళ్ళాడు. ఇల్లంతా చిన్నబోయినట్టుంది. సీత వున్న జాడ లేని అతనికి కనిపించలేదు. రామమ్మ అతన్ని చూడగానే కంటతడి పెట్టింది.

"సీత గారెక్కడండి?" అడిగాడు దాసు.

"పోయింది బాబు — అలా కాదో — అంతా సావకాశంగా చెప్తాను —" దాసు విస్తుపోతూ అక్కడే పీటమీద కూర్చున్నాడు.

"ఎవరికో నా అసలు బాబూ!...సీత ఆత్మహత్య చేసుకుంది. అప్పుడు బాబూ!.... ఆత్మాభిమానం చంపుకుని ఇలా బాధపడే దానికంటే అదే నయం చిటి." రామమ్మ సముద్ర ఘోషలా హోరుమంది.

"పోనీయండి — ఏం చేస్తాం?... అలా పోయింది. ఆమె యెవరో — మీ రెవరో — ఎందుకేడుస్తారు?"

"అయ్యో!...ఇన్నాళ్ళూ పోషించాను అది నా కన్నకూతురే బాబూ." రామమ్మ కళ్ళమ్మట నీళ్ళు జలజలా రాలాయి. దాసు శిలలా వుండిపోయాడు. రామమ్మ సన్నగా ఏడుస్తూ చెప్పిన దాని సారాంశమిది:

(మిగతా 64వ పేజీలో)

## సీత ★ 12 వ పేజీ తరువాయి

రాముమ్మ పుట్టినప్పట్నుంచీ దరిద్రదేవత పరిష్వంగనంలో నలిగిపోయింది. సీతను రెండో పెళ్ళివాడికిచ్చారు. పుస్తె కట్టిన కొద్ది రోజుల్లోనే భర్త పుటుక్కుమన్నాడు. సీత కొంత కాలం ఏడుస్తూ పుట్టింట గడిపింది. తరువాత ఎవడితోనో లేచిపోయింది.

ఆమెకు ప్రపంచం తన్ను రారమ్మని ఆహ్వానిస్తున్నట్టే కనిపించింది. కాని ఆ గాఢంలోకి వురికాక జీవితపు ఇనుప కటకటాల మధ్య సీత నలిగిపోయింది. ప్రపంచం ఆమెను పుక్కిలించి వుమ్మేసింది.

రాముమ్మ కూతురు లేచిపోయిందన్న సంగతి అందరికీ తెలుసు. తిరిగి వచ్చిన సీత తన కూతురని చెప్పకుంటే ఏదో వొకలా గడిచిపోతున్న ఆమె జీవితం ఎలాంటి విషమ్యలకు, ఎడ దెబ్బలకు లోనవుతుందో రాముమ్మకు బాగా తెలుసు. అందుకే ఇలాంటి తెరలు దించి సత్యాన్ని మరుగుపరిచింది.

"నేనూ దాని వెంట పోదామనుకున్నా— కాని ఈ కష్టరాళ్ళమాట?"

రాముమ్మ ప్రశ్న అతనిమీద కొంత బాధ్యతను విసిరినట్టైంది.

"ఆమె సాక్షాత్తూ నా కన్న కూతురనిపించింది" అన్న రాముమ్మ మాటల్లో వున్న నిజం ఇప్పుడతనికి బోధపడింది.

అతనికి తెలియకుండానే దాసు కళ్లు అశ్రుపూరితాలయ్యాయి. ఇప్పుడతనికి సీతను గురించి ఆలోచించే అవసరం కనిపించింది.

అతను మాట్లాడకుండా తిరుగుముఖం పట్టాడు. ఏడుస్తున్న రాముమ్మను ఓదార్చటానికి అతని కెలాంటి సాధనాలూ కన్పించలేదు. 'సీత ఆత్మహత్యకు నేను బాధ్యుణ్ణి కాదు కదా!' అని తెలివితక్కువ ప్రశ్న వేసుకున్నాడు.

అతనికి సీత అర్థం కాలేదు!....రాముమ్మ మాటల్ని దాసు పూర్తిగా విశ్వసించలేకపోయాడు....

దాసు తిరిగి వచ్చేస్తుంటే పెద్ద కుర్రాడు ఓ యింటి అరుగుమీద కూర్చుని దర్జాగా సిగరెట్టు కాలుస్తున్నాడు. తమ్ముణ్ణి ఐస్‌క్రీమ్ కొని తిన్నందుకు బాదిన వాడేనా ఇలా చేసేది?....దాసును చూసి అతను సిగరెట్టును దాచటానికి వృథా ప్రయత్నం చేశాడు....

దాసు నవ్వుకొంటూ సాగిపోయాడు.

★

అప్పట్నుంచి ఇలాగే సీతను గురించి ఆలోచిస్తూ కాలాన్ని, ఉత్సాహాన్ని చంపుకుంటున్నాడు! ★

# ★ దూరపు కొండలు ★

(13 వ పేజీ తరువాయి)

తత్వం మానసికంగానైనా అనుభవించాడనటానికి ఆస్కారం లేదనుకొంటాను.

కవులలో 'కింకిణీ మంద్ర ఘటాపంచాననులు' ఉండేవారు. గాలిస్తే 'కవి కేసరులు' 'కవి శార్దూలాలు' కూడా లభించవచ్చు. కాని కవి మత్తేభాలు దొరకవనుకొంటాను. అసలు పూర్వకాలపు కవుల సంగతేమో చెప్పలేను కాని, నేటి కవులకు మత్తేభాల దర్శనమే దుర్లభం. ఎప్పుడన్నా నూటికీ, కోటికీ ఏదో సర్కసు వచ్చి పిల్లల బలవంతాన వెళ్ళి చూడవలసివస్తే తప్ప.

మరి ఈగలూని ఈగలూ, వాటికున్నా నూత్నాకారం కలిగిన దోమలూ, మరి దేవుడు మేలు చేస్తే, నల్లులూ ఇవన్నీ కవికి నిత్యజీవిత సహచరులూ. అతని జీవితంలో సుఖదుఃఖాలన్నిటిలోనూ పాలుపంచుకొనేవి. వీటి సాహచర్యాన్ని కాదనగల సాహసం ఏ కవికుంటుంది? అందువల్లనే సాహిత్యంలో 'హస్తిమశకాంతరం' అనేది మిథ్య. కవితాలోకంలో 'కుంజరయూథంబు దోమ కుత్తుక సొచ్చెన్' అనవలసిన అవకాశాలు తరచు వస్తుంటాయి. అసలు అధునాతన కవులను ఈగలతో, దోమలతో (ప్రాచుర్యంలో) పోల్చిన హాస్యరసికులు ఎందరు లేరు? పైగా కవులు మక్షికా గుంజారాన్ని, మశకఝుంకారాన్ని చెవులతో వినటమే కాదు. హృదయంలో కూడా అనుభవిస్తారు. హృదయం కలవారు కావటంచేత ఒక్కొక్కసారి భావపరంపరలు ఈగలవలె ముసిరి అతనికి ఊపిరాడనీయవు. సూక్ష్మతరమైన ఊహలు 'ఏదియో అపూర్వశక్తి స్ఫురియించి అర్థముకాని భావగీతాల'వలె హృదయంలోని శ్రవణేంద్రియాల ప్రక్క మశకగాయనీమణుల్లా అస్ఫుట రాగాలాపన చేస్తుంటాయి. నిద్రముంచుక వస్తున్నప్పుడు బలవంతాన మేలుకొలిపి 'యామినీ సర్వభూతానాం'లో సాహిత్యసృష్టి చేయించగలిగినవి ఈగలు, దోమలూ, నల్లులూ తప్ప మరేమున్నాయి? యథార్థం చెప్పవలసివస్తే కవిత్వం రాయటానికి కావలసినవి 'నిరుపహతి స్థలాలూ, రమణీప్రియ దూతికా తెచ్చిఇచ్చు కప్పురంపు విడేలు' కావు. పగటిపూట ఈగలూ, రాత్రిపూట దోమలూ, నల్లులూ ఒక ముక్కలో ఇంకా చెప్పవలసివస్తే వీటినీ కవితాకీటకాలనవచ్చు. అందువల్లనే డి. డి. టీ. లూ, ఫిటు పంపులూ పెచ్చరిల్లినచోట కవితాకన్య కనిపించలేదు. క్రిమి విధ్వంసక రసాయనాలు మ్యునిసిపల్ ఆరోగ్యశాఖవారి పని సుకరం చేయవచ్చునేమో గాని కవితాభివృద్ధికి దోహదాలు కాజాలవు. అనుమతి గోడల మధ్య కవిత్వం మూడు పూవులూ ఆరు కాయలు కాయలేదూ? నవ్వులను నాయికలుగా పెట్టి ఎవరైనా ఓ ఆధునిక ప్రబంధం రాయమనండి చూదాం? అంతవరకెందుకూ, కొన్ని కొన్ని నగరాల్లో కవులూ, కళాకారులూ ఎక్కువమంది ఉద్భవించటానికి కారణం ఇదేనని నేను రుజువు చేయగలను. మ్యునిసిపల్ ఆరోగ్యాధికారుల ఉత్సాహం ఏ కాలంలో పెచ్చు పెరుగుతుందో, తదనుగుణంగా కవితా సృజనానుకూలమైన వాతావరణం ఆ నగరంలో తగ్గిపోతుందని లెక్కలతో సహా రుజువు చేయవచ్చు. రామన్న గోడలు కవిత్వానికి గిడ్డంగులని. ఈ సిద్ధాంతంవల్ల తేలుతున్నది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు లక్షలు వెచ్చించి కవితాప్రియులైన పాలకులను, మ్యునిసిపల్ అధికారులను అవపసంగా బానపెట్టి, అనులుపాలన చేస్తున్న ఆరోగ్యప్రణాళికల పట్ల, కవులందరూ ఏకకంఠంతో తమ అసమ్మతి తెలియచేయవలసి ఉంది. వీరి అసమ్మతికి భూతదయాపరులందరూ తమ సమ్మతి తెలియచేయవచ్చు. బుద్ధుడూ, మహావీరుడూ జన్మించింది ఈ దేశంలో కాదా? ★



Edited, Printed and Published by
NARLA VENKATESWAR RAO
at the "Indian Express" Press,
Old Madras Club Compound
"Clubhouse," Mount Road, Madras